కల్యాణతంతు జరిపిస్తున్న అర్చకులు

శాస్త్రోక్తంగా నృసింహుడి నిత్య కల్యాణం

మఠంపల్లి, డిసెంబర్ 2 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో నిత్య కల్యాణాన్ని అర్చకులు శనివారం శాస్త్రోక్తంగా జరిపించారు. ముందుగా స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించారు. అనంతరం ఆలయ పురవీధుల్లో గరుఢ వాహనంపై స్వామి వారిని ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్ పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

మేళ్లచెర్వు, డిసెంబర్ 2 : మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి అభిషేకాలు, భజనలు, పడిపూజ అనంతరం దాతల సహకారంతో అయ్యప్ప మాలధారులకు అన్నదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో అర్చకులు, కమిటీ సభ్యులతో పాటు వెంకట్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, కొండలు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల గడువు పెంపు

మేళ్లచెర్వు, డిసెంబర్ 2 : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల గడువును ఈ నెల 11 వరకు పొడిగించినట్లు స్థానిక జడ్పీహెచ్ఎస్ సెంటర్ కోఆర్డినేటర్ పొనగండ్ల నారపరెడ్డి, సహాయ కోఆర్డినేటర్ గురుస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువు మధ్యలో నిలిపిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9848722550 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

కట్టవారిగూడెం .. అభివృద్ధిలో ఘనం

- పూర్తిగా మారిన గ్రామ రూపురేఖలు
- ఎమ్మెల్యే చొరవతో మరింత అభివృద్ధి
- రూ. కోటికి పైగా నిధులతో సకల వసతులు

గరిడేపల్లి, డిసెంబర్ 2 : మండలంలోని రాయిని గూడెం గ్రామ పంచాయతీకి ఆవాసంగా ఉంటూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న కట్టవారిగూడెం గ్రామం ప్రస్తుతం సకల వసతులతో అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందింది. బీఆర్ఎస్ అధికారంలోకొచ్చాక ఆవాస గ్రామాలు, తండాలను నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటుతో అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయి. అప్పటి వరకు అభివృద్ధి అంటే ఏమిటో ఎరుగని ఊరు ప్రభుత్వ నిధులతో తన రూపురేఖలను మార్చుకుని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందింది. మండలంలోని కట్టవారిగూడెం నూతన గ్రామ పంచాయతీలో 1,111 జనాభా ఉండగా సుమారు 8వార్డులు ఉన్నాయి. ఒకప్పుడు మౌలిక వసతులు కరువై ఈ గ్రామ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. గడిచిన నాలుగేండ్లుగా విడుదలైన పల్లె ప్రగతి నిధులతో గ్రామం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందింది. ప్రభుత్వం విడుదల చేసే ప్రత్యేక అభివృద్ధి నిధులతో పాటు, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో సుమారు రూ. కోటికి పైగా వెచ్చించి గ్రామంలో సీసీరోడ్లు, సైడ్ డ్రైన్లు, ఉపాధి హామీ పథకంతో గ్రామ శివారులో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, డంపింగ్ యార్డు, సెగ్రిగేషన్ షెడ్డు నిర్మాణాలు పూర్తి చేసి ఉపయోగంలోకి తెచ్చారు. దీంతో కట్టవారిగూడెంలో అభివృద్ధి ఘనంగా జరిగింది.

కట్టవారిగూడెంలో ఏర్పాటు చేసిన సీసీరోడ్డు

వీధులన్నీ సీసీలే..

గ్రామంలో విశాలంగా ఉన్న వీధులు ఒకప్పుడు మోకాలి లోతు గుంటలు ఉండి ఇబ్బంది కరంగా ఉండేది. వానలు వచ్చినప్పుడు వాటిలో నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బంది కలిగేది. కానీ ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేసిన లక్షల రూపాయల నిధులతో ఆ పరిస్థితులు కనుమరుగై ఇప్పుడు గ్రామంలోని వీధులన్నీ సీసీలుగా మారిపోయాయి. గ్రామంలో 13 సీసీ రోడ్లు ఉండగా, 6 డ్రైన్‌ల ఏర్పాటుతో పరిశుభ్రతకు నిదర్శనంగా మారింది. అదేవిధంగా వీధి లైట్ల ఏర్పాటుతో రాత్రి కూడా వెలుగులు నిండుకుంటున్నాయి.

ఎటు చూసినా పచ్చదనం

గ్రామంలో 10 గుంటల విస్తీర్ణంలో సుమారు 1000 మొక్కలతో పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారు. దీంతో అవి పెరిగి పెద్దవి కావడంతో గ్రామంలో పచ్చదనం నిండుకుంది. దీనికి తోడు హరితహారంలో రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు సైతం బాగా పెరిగి పెద్దవై పచ్చదనంతో ఆహ్లాదం కలిగిస్తున్నాయి. అదేవిధంగా గ్రామంలో ఖాళీగా ఉన్న ప్రదేశాలలో మొక్కలు నాటారు. వీటి కారణంగా గ్రామం పచ్చదనానికి ప్రతీకగా మారింది.

వైకుంఠధామంతో తీరిన బాధలు : గతంలో గ్రామంలో ఎవరు చనిపోయినా వారి సొంత వ్యవసాయ భూములో దహన సంస్కారాలు నిర్వహించుకోవాల్సి వచ్చేది. వరి పొలాలు నాటితే మాత్రం పరిస్థితి చాలా ఇబ్బందికరంగా మారేది. కానీ ప్రభుత్వం వైకుంఠధామం ఏర్పాటుకు లక్షల రూపాయల నిధులు విడుదల చేయడంతో గ్రామ సమీపంలో దీనిని నిర్మించారు. దీంతో గ్రామంలో సమస్య తీరినట్లైంది.

గ్రామానికి మంజూరైన నిధులు

- గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణానికి రూ.44లక్షలు
- నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20లక్షలు (అంచనా వ్యయం)
- డ్రైనేజీల ఏర్పాటుకు రూ.12.14 లక్షలు
- టాక్టర్, ట్రాలీ, ట్యాంకర్‌కు రూ.9.60 లక్షలు
- వైకుంఠధామానికి రూ.12.60లక్షలు
- డంపింగ్‌యార్డు (సెగ్రిగేషన్ షెడ్) రూ.2.50లక్షలు
- పల్లె ప్రకృతి వనానికి రూ.2.18 లక్షలు
- గ్రామ పంచాయితీ నర్సరీ రూ.1.65లక్షలు
- కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ 21 మంది లబ్ధిదారులకు రూ.21.02లక్షలు
- సీఎంఆర్ఎఫ్ నిధులు 21మందికి రూ.20 లక్షలు
- రైతు బీమా 5 యూనిట్లు రూ.25 లక్షలు
- ఆసరా పింఛన్లు 24మంది వికలాంగులు, వృద్ధులు, వితంతులు 112 మంది లబ్ధిదారులు

కట్టవారిగూడెంలో వైకుంఠధామం

ఎమ్మెల్యే సహకారంతోనే గ్రామం అభివృద్ధి

గ్రామాభివృద్ధిలో ప్రజలతో పాటు ఎమ్మెల్యే సైదిరెడ్డి సహకారం ఎనలేనిది. ఏ పని అడిగినా కాదనకుండా చేసిండు. రోడ్డు కావాలంటే రోడ్డు, సీసీలు కావాలంటే సీసీల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించారు. దీంతో గ్రామాన్ని రూ.కోటి పైగా నిధులతో అభివృద్ధి చేయగలిగాం. దీంతో గ్రామంలోని సమస్యలన్నీ తీరిపోయాయి. ఇదంతా ఆయన సహకారంతోనే చేయగలిగాం. గ్రామం మరింత అభివృద్ధికి మరింత కృషి చేస్తాం.

– మీసాల అపర్ణ, సర్పంచ్, కట్టవారిగూడెం

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

నేరేడుచర్ల, డిసెంబర్ 2 : మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎక్కువ మంది ప్రజాప్రతినిధులు గైర్వాజరుతో సాదాసీదాగా జరిగింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లకుమళ్ల జ్యోతీభిక్షం అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశానికి పూర్తిస్థాయి కోరం రాక వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలో ఏడుగురు ఎంపీటీసీలకు గాను నలుగురు మాత్రమే హాజరయ్యారు. ఎంపీపీ జ్యోతితో పాటు చిల్లేపల్లి ఎంపీటీసీ తిప్పన లక్ష్మి, కల్లూరు ఎంపీటీసీ నందిపాటి నాగవేణి, సోమారం ఎంపీటీసీ వస్కుల మధురవాణి, 17మంది సర్పంచులకు గాను కేవలం ఐదుగురు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. ట్రాన్స్‌కో, వ్యవసాయ, సాంఘీక సంక్షేమ, వైద్య ఆరోగ్య, గ్రామీణాభివృద్ధి, విద్యా శాఖల అధికారులు మాత్రమే హాజరై ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సమావేశాలకు ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరు కావడంలో అలసత్వం వహిస్తున్నారు. కొన్ని శాఖల అధికారులు క్రింది స్థాయి సిబ్బందిని సమావేశాలకు పంపిస్తున్నారు. వారి నివేదికను చదివే సమయంలో ఏదైన విషయంపై ప్రశ్నిస్తే 'మాకు తెలియదు.. మాసారు రాలేదు' అని సమాధానం చెప్పి తప్పించుకుంటున్నారు. పూర్తిస్థాయిలో అధికారులు రావాలని ప్రతి సమావేశంలో చర్చించినప్పటికీ ఫలితం కనిపించడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కొంత మందికి ఎన్నికల డ్యూటీ వల్ల సమావేశానికి హాజరుకాలేదని, వచ్చే సమావేశానికి అన్ని శాఖల అధికారుల వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ శంకరయ్య తెలిపారు. సమావేశంలో జడ్పీటీసీ రాపోలు నర్సయ్య, వివిధ శాఖల అధికారులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జ్యోతీభిక్షం

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు అల్లీపురం విద్యార్థులు

మఠంపల్లి, డిసెంబర్ 2 : మండలంలోని అల్లీపురం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఈ.బ్రహ్మం, బి.కావ్య రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం చిరంజీవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి ఖోఖో టోర్నమెంట్‌లో ద్వితీయ స్థానం సాధించి ఈ నెల 26,27,28తేదీల్లో కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిక్రీడలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

భవన నిర్మాణ కార్మికులకు పని కల్పించాలి : ఐఎఫ్‌టీయూ

గరిడేపల్లి, డిసెంబర్ 2 : భవన నిర్మాణ కార్మికులకు పనులేక ఇబ్బందులు పడుతున్నందున ఎవరు అధికారంలోకి వచ్చినా పని సౌకర్యం కల్పించి అండగా నిలవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్ కోరారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కార్మికులకు పనులు లేక వారి ఇండ్లు గడవడమే కష్టం అవుతుందన్నారు. కావున ఎవరు అధికారంలోకి వచ్చినా వారికి అన్ని రంగాల్లో తగిన ప్రాధాన్యం కల్పించాలన్నారు. సమావేశంలో పలువురు సంఘం నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

వధువు కావలెను
అమ్మాయి కావలెను: 1వ అన్ని కులాలు, కోమట్ల అబ్బాయి 35 M.Sc., M.Ed ప్రైవేటు లెక్చరర్ రోజు 700, ఆస్తి 30 లక్షలు, నల్లగొండ. 9121325068.
NLG-

WANTED
నల్లగొండ పట్టణంలోని DVK రోడ్, నేషనల్ ఫంక్షన్ హాల్ దగ్గర గల ఇంట్లో హోమ్ ట్యూషన్ (E/M) చెప్పడానికి టీచర్ కావలెను. సంప్ర॥ సెల్:6305315485.
NLG-15115

నర్స్ కావలెను
ICUలో పని చేసిన అనుభవం గల నర్స్ నల్లగొండలోని DVK రోడ్, నేషనల్ ఫంక్షన్ హాల్ దగ్గర గల ఇంట్లో పేషంట్‌కు (నైట్ షిఫ్ట్) సేవ చేయుటకు కావలెను. సంప్ర॥6305315485.
NLG-15116

INDUSIND BANK
COMMERCIAL VEHICLE FOR SALE
1) AL 1415 HE BS6 KRD RIG COPCO XAVS600 COMP 2021 MODEL TS29L9552 Deal No.AVK00145E
Cell No.9959445310
D.No.797, 1ST FLOOR Bharath Reddy Complex, Main Road, Kodada, Suryapet (Dist.) 508206

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314353-All

WANTED
★హైదరాబాద్‌లో వృద్ధులను వారి ఇంట్లోనే ఉండి చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీతం: 14-25 వేలు. ఏజెంట్ కమీషన్: 3-5 వేలు. 20-50 సం॥. హేమ హోంకేర్: 7330746999.
NT-320941-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777630 | ఉమ్మడి జిల్లా : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపునూరి : 9182777638